## గడప గడపకూ

# గులాబీ సేన

### నియోజకవర్గాల్లో జోరుగా ప్రచారం

### ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న అభ్యర్థులు

### పట్టణాలు, పల్లెల్లో పెరుగుతున్న ఆదరణ

### భారీగా చేరికలు

**ఎన్నికలు సమీపిస్తున్న** నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లోని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రజలతో నిత్యం సభలు, సమావేశాలు నిర్వహిస్తూనే రోడ్‌షోల్లో తమ ప్రసంగం ద్వారా ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. బుధవారం ఆసిఫాబాద్, జైనూర్, నార్నూర్‌లో జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు, పెంచికల్‌పేట్, బెజ్జూర్ మండలాల్లో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రచారం చేశారు. ఇక మంచిర్యాలతో పాటు లక్షెట్టిపేట మండలం రంగపేటలో గడప గడపకూ వెళ్లి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఓట్లు అభ్యర్థించారు. తాండూరులో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. అభివృద్ధిని చూసి.. మరోసారి ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఇక చెన్నూర్ నియోజకవర్గంలో గులాబీ సైనికులు ర్యాలీలతో హోరెత్తించారు. పలుచోట్ల కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి వందలాది కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.



యువబలం : ఆసిఫాబాద్‌లోని తన నివాసంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి



గెలుపు వైపు సాగుదాం : తాండూర్ : మాదారం త్రీ ఇంక్లైన్‌లో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే చిన్నయ్య



అన్నా మీవెంటే : జన్నారం : భూక్యా జాన్సన్‌నాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన తిమ్మాపూర్‌కు చెందిన మహిళలు



నా బలగం : పెంచికల్‌పేట్‌లో ర్యాలీగా వస్తున్న సిర్పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప



దండు కదిలింది : మందమర్రి పాతబస్టాండ్ ఏరియాలో బీఆర్ఎస్ నాయకుల ర్యాలీ



కదిలిన గులాబీ దళం : ఆసిఫాబాద్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల



కారుకే జై కొట్టు : పెంచికల్‌పేట్‌లో మహిళలతో కలిసి జై కొడుతున్న ఎమ్మెల్యే కోనప్ప



కటింగ్ చేసి.. కారుకు ఓటడిగి : రెబ్బెనలో సెలూన్ సెంటర్‌లో కటింగ్ చేస్తూ ప్రచారం చేస్తున్న రెబ్బెన జడ్పీటీసీ వేముర్ల సంతోశ్



మ్యానిఫెస్టో చూడు.. మరచిపోకు : చెన్నూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



బాపు బాగున్నవా : మంచిర్యాలలో వృద్ధుడిని ఓటడుగుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు



గులాబీ సేన : మందమర్రి శాంతి నగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



మ్యానిఫెస్టో మనదే.. : దండేపల్లి : నాగసముద్రంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చూపిస్తున్న మహిళలు



అక్కా మరువకు : మందమర్రిలో మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న నాయకురాళ్లు



అవ్వా మీ ఓటు మాకే : దండేపల్లి : నాగసముద్రంలో ప్రచారం చేస్తున్న నాయకులు